క్లుప్తంగా

భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి

కంచికచర్ల: మండలంలోని చెవిటికల్లు, కునికెన పాడు గ్రామాల్లో భూముల రీసర్వే పనులు ప్రారంభించామని తహసీల్దార్ పబ్బూరి శంక రబాబు బుధవారం తెలిపారు. రీ సర్వే చేసే సమయంలో రైతులు మండల రెవెన్యూ అధికా రులు, సర్వేయర్లకు సహకరించాలన్నారు. వం దేళ్ల క్రితం సర్వే చేసిన భూములను తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రీ సర్వే చేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ బస వరావు, డీటీ నాగుల్‌మీరా, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

20న బహిరంగ వేలం

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో ఉన్న యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆల యంలో ఈ నెల 20న పలు రకాల వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో జయప్రకాష్‌బాబు బుధవారం తెలిపారు. ఆలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు కొబ్బరిచిప్పలు పోగు చేసుకునేందుకు, కిరా ణా అమ్ముకునేందుకు, స్వామి వారి చిత్ర పటాలు, పూలు అమ్ముకునే హక్కుకు వేలం పాటలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని కోరారు.

పలు ఆలయాలలో మాస శివరాత్రి పూజలు



నందిగామ: మాస శివరాత్రి నేపథ్యం లో మండలంలోని పలు శివాలయా లలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. పట్ట ణంలోని రామలిం గేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కూడలి సంగమే శ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. వీటితోపాటు మండలంలోని అడవిరావులపాడు, రాఘవాపురం, గొల్లమూడి, మాగల్లు గ్రామాలలోని శివా లయాలలో విశేష పూజలు నిర్వహించారు. పట్టణ శివారు మున్నేటి తీరాన గల విజ్ఞాన నందీశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు స్వామివారికి స్వయంగా క్షీరాభిషేకాలు నిర్వ హించారు. ఆయా పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి ఆటల పోటీలకు ఎంపికలు

వత్సవాయి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 14, 15 తేదీలలో వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు నిర్వహించను న్నట్లు ఎంఈవో ఎల్.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, అండ ర్-17 బాలురు, బాలికల విభాగంలో కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, షటిల్, యోగ, అథ్లె టిక్స్ ఆటలలో ఎంపికలు జరుగుతాయని చెప్పారు. అండర్-14కు 2010 జనవరి ఒకటో తేదీ తరువాత, అండర్-17కు 2007 జనవరి ఒకటో తేదీ తరువాత జన్మించి ఉండాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు తమ ఆధార్ కార్డు, ఎలిజబుల్ సర్టిఫికెట్లతో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు పీడీలు వై.లక్ష్మీకుమారి, ఎం.బాబురావులను సంప్రదించాలన్నారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు



పెనుగంచిప్రోలు: క్రీడలతో మనిషికి మాన సికోల్లాసం లభిస్తుందని ఎంఈఓ డి.రవీంద్ర అన్నారు. స్థానిక కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం ముగి శాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ క్రీడల్లో విజేతలైన వారు నియోజకవర్గ స్థాయిలో పాల్గొంటారన్నారు. అక్కడ కూడా విద్యార్థులు బాగా రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం కె.జలజ, పీడీలు ఎం.శ్రీని వాసరావు, గంటా వెంకటేశ్వరరావు, వేగినేటి వెంకటరమణ, బాబూప్రసాద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మొక్కల పంపిణీ

చందర్లపాడు(నందిగామ టౌన్): మానవాళి మను గడ మొక్కలపై ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఎంఈవో శ్యాంబాబు అన్నారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రీజీ పిరమిడ్ స్పిరి ట్యువల్ సొసైటీ, బృందావన ప్రేమికుల సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని తోటరావు లపాడు గ్రామంలోని పాఠశాలల విద్యార్థులకు బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షిం చాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు సుధాకర్, గ్రామ పెద్ద ములకలప ల్లి కృష్ణమోహన్, కార్యక్రమ నిర్వాహకురాలు రమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండుగలా నూతన పింఛన్ల పంపిణీ



కేతవీరునిపాడులో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ అరిగెల సుందరమ్మ



సుబ్బాయిగూడెంలో నూతన పింఛన్ పంపిణీలో ఎంపీపీ గాంధీ, సర్పంచ్ వెంకటేశ్వరరావు

నందిగామ: నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయాల పరిధిలో పండుగలా జరు గుతోంది. బుధవారం పలు వార్డు, గ్రామ సచివా లయాల పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్ లను ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజాప్రతిని ధుల చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని 3,7 వార్డుల పరిధిలో మంజూరైన నూతన పింఛన్‌లను ఆయా వార్డుల నాయకులు షేక్ ఖాలిక్, బెజవాడ రాజశేఖర్ పంపిణీ చేశారు. మం డలంలోని కేతవీరునిపాడు గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను ఎంపీపీ అరిగెల సుందరమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నెలకుదుటి శివ నాగేశ్వ రరావు పంపిణీ చేశారు. మాగల్లు గ్రామంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఎంపీటీసీ సభ్యురాలు కె.శోభారాణి చేతుల మీదుగా లబ్ధిదారు లకు నూతన పింఛన్లు అందజేశారు. అడవిరావు లపాడు గ్రామంలో నూతనంగా మంజూరైన 32 పింఛ న్‌లను వైస్ ఎంపీపీ ఆకుల రంగా అందజేశారు. కొం దూరు గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్ లను ఎంపీటీసీ సభ్యుడు దేవినేని నాగేశ్వరరావు, పలువురు పార్టీ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదా రులకు అందజేశారు.

నిరుపేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం
మండలంలో 380 మందికి
నూతన పింఛన్‌లు పంపిణీ

పెద్దాపురం(వీరులపాడు): నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను స్థానిక సచివాలయంలో బుధవారం ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో 380 నూతన పింఛన్‌లు మం జూరయ్యాయన్నారు. నిరుపేదలకు అండగా ఉండ టంతో పాటు చేయగలిగినంత మంచి చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తు న్నారని తెలిపారు. నియోజకవర్గంలో సైతం ప్రజా సమస్యలు తెలుసుకోవటమే కాకుండా పరిష్కారానికి శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహన రావు, శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలి పారు. సమస్య ఉందంటే మేమున్నామంటూ ఎమ్మెల్యే సోదరులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉం టున్నారని కొనియాడారు. మంచి చేస్తున్న ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే జగన్‌మోహనరావుకు అండగా ఉండి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 289 మందికి కొత్త పింఛన్లు పంపిణీ

వత్సవాయి: ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూ రైన పింఛన్లను లబ్ధిదారులకు అందించనున్నట్లు ఎం పీడీవో సీహెచ్ చిన్నారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవర



పెద్దాపురంలో లబ్ధిదారులకు నూతన పింఛన్‌లు అందజేస్తున్న ఎంపీపీ కోటేరు లక్ష్మి

ణలో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్, టీటీడీ బోర్డు సభ్యుడు సామినేని ఉదయభాను లబ్ధిదారులకు పింఛన్లను అం దిస్తారని తెలిపారు. మండలంలో మొత్తం 289 కొత్త పింఛన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులం దరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నేడు 340 మందికి నూతన పింఛన్‌ల పంపిణీ

చిల్లకల్లు(జగ్గయ్యపేట): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలానికి నూతనం గా మంజూరైన ఆయా రకాల పింఛన్‌లను లబ్ధిదారు లకు అందజేస్తున్నట్లు ఎంపీడీవో రమేష్‌బాబు బుధ వారం తెలిపారు. మండలంలో 19 గ్రామ సచివాల యాల పరిధిలో కొత్తగా 340 మందికి పలు రకాల పిం ఛన్‌లు మంజూరయ్యాయన్నారు. ఈ పింఛన్‌లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను చేతుల మీదుగా అందజేస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని లబ్ధిదారులు, సర్పంచ్‌లు, సచివా లయ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

పింఛన్ల పంపిణీ చారిత్రాత్మకం

సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పిం ఛన్లు పెంచుకుంటూ పోవటం చారిత్రాత్మకమని ఎం పీపీ మార్కపూడి గాంధీ అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో బుధవారం జరిగిన నూతన పింఛన్ల పంపిణీలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కరోనా కష్టకాలంలో కూడా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందన్నారు. నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పూర్ణయ్య, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నాయ కులు బెజవాడ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, సచి వాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అంగన్‌వాడీ సిబ్బం ది, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులుపాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో
507 నూతన పింఛన్లు మంజూరు

పెనుగంచిప్రోలు: మండలానికి కొత్తగా 507 పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. ముచ్చింతాల, అనిగండ్లపాడు, సుబ్బాయి గూడెం గ్రామాల్లో బుధవారం ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా వీటిని పం పిణీ చేశామని చెప్పారు. మిగిలిన గ్రామాల్లో గురువారం పంపిణీ జరుగుతుందన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ముత్యాలమ్మకు బోనాలు



జగ్గయ్యపేటఅర్బన్: శ్రావణ మాస ముగింపు వేడుకల్లో భాగంగా స్థానిక ముత్యాలమ్మవారి వీధిలో ఉన్న శ్రీముత్యాలమ్మ వారి ఆలయం లో శ్రావణ మాసోత్సవాలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కోదాడ రోడ్‌లో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద నుంచి పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలతో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు ప్రభలతో, మేళ తాళాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లారు. అనంతరం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను పాల్గొని అమ్మవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ప్రారంభమైన ఆటల పోటీలు

కంచికచర్ల: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి బి.బాలాజీ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పలు విభాగాల్లో విద్యార్థులకు నిర్వ హించిన ఆటల పోటీలను ప్రారంభించారు. ముందుగా మండల స్థాయిలో ఆటల పోటీలను విద్యార్థులకు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారిని నియోజకవర్గ స్థాయిలో, ఆ తర్వాత జిల్లా స్థాయికి పంపుతారన్నారు. బుధవారం ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించామని, గురువారం అథ్లెటిక్స్ పోటీలు జరుపుతామని చెప్పారు. కార్య క్రమంలో హెచ్‌ఎం పి.సుబ్బారెడ్డి, పీడీ పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ ఉదయభాను



5 వ వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేటఅర్బన్: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షే మమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం పట్టణంలోని 2 వ నంబరు సచివాలయం పరిధిలోని 5 వ వార్డు ఆర్టీసీ కాలనీ, చింతల తోపు తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉద యభాను ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సంక్షేమ లబ్ధిని తెలియజేసే సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అం దించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లా డుతూ పాలనలో సంస్కరణలు తీసుకొచ్చి దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ప్రజల్లో మంచి మార్కులు పడుతుం డటంతో ప్రతిపక్ష టీడీపీ నేతలు ఓర్వలేక పోతు న్నారని అన్నారు. దీంతో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. స్థానికులు పలు సమస్యలను ఉదయభాను దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు వట్టెం మనోహర్, సాధుపాటి రాజు, దువ్వల రామకృష్ణ, పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీని వాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి చెరు కుమల్లి రాంబాబు, నాయకులు గరికె తిరుప తయ్య, కొమ్మూరి కొండ, సిద్దినేని నాగు, అన్నెపాక రమేష్, బెంబవరకు కృష్ణకుమారి, అడపా రమణి, పగడాల బుజ్జి పాల్గొన్నారు.

అవినీతికి తావులేని పారదర్శక పాలన

గడపగడపలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



జుజ్జూరు గ్రామంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జుజ్జూరు(వీరులపాడు): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన సాగిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలో బుధవారం ఆయన గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాల అమలు తేదీల క్యాలెండర్‌ను అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభు త్వాల హయాంలో గ్రామీణ ప్రాంతాలు కనీస అభి వృద్ధికి నోచుకోలేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయటమే కాకుండా గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నార న్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణంతో పాటు గ్రామాలలోని ప్రధాన రహదారులను సైతం ప్రాధాన్యతాక్రమంలో సిమెం ట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి రానున్న ఎన్నిక లలో మద్దతు పలికి విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎం పీపీ నాగుల్‌మీరా, సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ జమాలుద్దీన్, రమావత్ రాము, ఫయాజ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 200 మంది వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, పార్టీ నాయకులు

నందిగామటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తూ మనసుకు హత్తుకునే పాలన సాగిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. వీరు లపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన 200 మంది బుధవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీలో చేరారు. షేక్ మస్తాన్, షేక్ మీరాసా హెబ్, షేక్ పెద్ద కరీమ్, షేక్ చిన్న కరీమ్, షేక్ బడేమి యాలతో పాటు పార్టీలో చేరిన వారికి నందిగామ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా వారంతా జుజ్జూరు నుంచి భారీ బైకు ర్యాలీగా నందిగామకు తరలివచ్చారు. ఈ సందర్భం గా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవనోపాధికి బాటలు వేశారని అన్నారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, ఫయాజ్, షేక్ యాకుబ్ అలీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి



పెనుగంచిప్రోలు: తల్లీబిడ్డల ఆరోగ్యానికి పౌష్టి కాహారం తప్పనిసరి అని చిల్లకల్లు ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీభార్గవి అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తు న్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. చిరుధాన్యాల వలన మంచి ఆరోగ్యంతో పాటు రక్తహీనత తగ్గుతుందన్నారు. చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. కార్య క్రమంలో వైద్యాధికారి పి.ఇందిర, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉషారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. సుబ్బాయిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అనిగండ్లపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొని పోషకాహారంపై అవగాహన కల్పించారు.

ఓటరు వెరిఫికేషన్‌పై రాజకీయ పక్షాలతో సమీక్ష



నందిగామ: నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు రావాలంటే, తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయపక్షాలు సహకరించాలని ఆర్డీఓ ఎ.రవీంద్రరావు కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం సాయం త్రం ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమానికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామం లోనూ బీఎల్ఓ ల ద్వారా ఓటర్ వెరిఫికేషన్ జరిగింద న్నారు. వాటిలో జాబితా నుంచి తొలగించిన, బదిలీ చేసిన ఓట్లకు సంబంధించి వెరిఫికేషన్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

వైఎస్సార్ ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గాంధీ, పక్కన సర్పంచ్ వెంకటేశ్వరరావు

సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు): గ్రామీణ ప్రాం త ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఈనెల 15 నుం చి ప్రారంభించనున్న వైఎస్సార్ ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమ ష్టిగా కృషి చేయాలని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. స్థానిక సచివాలయ ఆవరణలో బుధవారం కార్యక్రమానికి సంబంధించి ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరి ఆరోగ్య రక్షణ నిమిత్తం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకు నేందుకు సమష్టిగా బాధ్యత వహించాలన్నారు. కార్య క్రమంలో సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, ఉపస ర్పంచ్ జి.పూర్ణయ్య, బెజవాడ శ్రీనివాసరావు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చుక్కలనంటిన వినాయక విగ్రహాల ధరలు




నందిగామ పట్టణంలోని ఓ వినాయక విగ్రహాల విక్రయ శాలలో కొనుగోలుదారుల సందడి

నందిగామ: వినాయక చవితి సమీపిస్తున్న నేపథ్యం లో విగ్రహాల ధరలు కొండెక్కాయి. గతంతో పోల్చు కుంటే కరోనా తరువాత గత మూడు సంవత్సరా లుగా చవితి పందిళ్లు గణనీయంగా తగ్గాయి. ఏడాది కాలంగా సాధారణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేం దుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేసుకుంటున్నా యి.ఈ నేపథ్యంలో నిన్నమొన్నటి వరకు అందుబా టులో ఉన్న వినాయక విగ్రహాల ధరలు ఒక్కసా రిగా ఆకాశాన్నంటాయి. ఐదు అడుగుల వినాయక విగ్రహాల ధరలు నిన్నటివరకు రూ. 3,500 నుంచి రూ. 5 వేల వరకు విక్రయించారు. కొనుగోలుదా రులు ఎగబడడంతో ఒకేసారి ధరలు రెండింతలు పెంచేశారు. అదే ఐదడుగుల విగ్రహం ధర బుధ వారం నందిగామలో రూ.10 వేల నుంచి రూ.13 వేల వరకు విక్రయించడం గమనార్హం. పర్యావర ణానికి హాని చేస్తాయని తెలిసినప్పటికీ కొనుగోలు దారులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలు ఆకర్షణీయంగా కనిపిస్తుండడంతో వాటి వైపే మొగ్గు చూపుతున్నారు. పర్యావరణాన్ని కాపాడాలి, మట్టి విగ్రహాలనే వినియోగించాలని అధికారులు ఎంత మొత్తుకుంటున్నా ఉత్సవ కమిటీలకు పట్టడం లేదు. ఈ తరుణంలో ఉత్సవ కమిటీల ఉత్సాహాన్ని గణపతి విగ్రహాల విక్రయదారులు సొమ్ము చేసుకుంటున్నారు.

అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు

- ప్రభుత్వ విప్ ఉదయభాను
- రూ.15 లక్షలతో రోడ్డు, డ్రెయిన్, రూ.8 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



సీసీ రోడ్డు, డ్రెయిన్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేటఅర్బన్: రానున్న రోజుల్లో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 5 వ వార్డులోని 2 వ వీధిలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్, రూ.8 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ఎమ్మెల్యే ఉదయ భాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వర రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, సాధుపాటి రాజు, దువ్వల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, వార్డు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వైవై కాలనీ వాసులకు త్వరలో ఇళ్ల పట్టాలు అందజేస్తాం

జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలోని 5 వ వార్డు, వైవై కాలనీ వాసులకు 46 ఏళ్లుగా ఉన్న చిరకాల వాంఛ అయిన ఇళ్ల పట్టాల సమస్యకు ఎట్టకేలకు కదలిక మొదలైంది. వారి సాధక బాధలను తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను దీర్ఘకాలికంగా ఉన్న ఇళ్ల పట్టాల సమస్యపై దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక 5 వ వార్డులో వైవై కాలనీ వాసులు, ఇళ్ల స్థలాల యజమా నులతో ఉదయభాను సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1977లో ఇందిరా గాంధీ హయాంలో సర్వే నంబర్ 322లో సుమారు 250 కుటుం బాలకు ఒక్కొక్కరికి 5 సెంట్ల స్థలాన్ని కేటాయించారన్నారు. ఆ తరువాత జరిగిన కొన్ని పరిణామాల వలన కొందరి చేతులు మారడంతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవ కాశం లేక నేటికీ అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీర్ఘకాలికం గా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో కలెక్టర్‌తో పాటు, ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లానని తెలిపారు. ఈ విషయాన్ని మరొకసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన కాలనీవాసులకు పట్టాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.